# ఆర్టీసీ కలెక్షన్ సూపర్.. ప్రయాణికుల రవాణా మాత్రం అట్టర్ ప్లాప్.

**మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీ.. కరువైన అదనపు సర్వీసులు**

**50 సీట్ల ఎక్స్‌ప్రెస్‌లో 80 మందికి పైగా ప్రయాణం**

**బస్సు కంట్రోల్ తప్పితే ఎవరిది బాధ్యత?పర్యవేక్షణ మరిచిన డిపో అధికారులు!**

**ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. ప్రయాణికుల భద్రతపై ఏదీ..?**



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (10ఆగస్ట్ 2026) :**ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల సరిహద్దు ప్రాంతాలైన సూర్యాపేట, తిరుమలగిరి, మోత్కూర్, తొర్రూర్ ప్రధాన రహదారిలో ఆర్టీసీ బస్సు ప్రయాణం రోజు రోజుకూ నరకప్రాయంగా మారుతోంది. ప్రయాణికుల రద్దీకి తగినట్లుగా ఆర్టీసీ యాజమాన్యం బస్సులను నడపకపోవడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణా లోపం, అపరిమిత రద్దీతో ప్రతిరోజూ బస్సుల్లో ప్రయాణించడం ఓ పెద్ద యుద్ధంలా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీ.. కరువైన సర్వీసులు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఈ ప్రధాన మార్గంలో మహిళా ప్రయాణికుల సంఖ్యతో పాటు సాధారణ ప్రయాణికుల తాకిడి గణనీయంగా పెరిగింది. మోత్కూర్, తిరుమలగిరి కేంద్రాల చుట్టుపక్కల ఉన్న పదుల సంఖ్యలో గ్రామాల నుంచి వ్యాపారులు, ప్రభుత్వ, వ్యక్తిగత ఉద్యోగులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు నిత్యం హైదరాబాద్, భువనగిరి, తొర్రూర్ వైపు ప్రయాణిస్తుంటారు. అయితే, దానికి అనుగుణంగా ఆర్టీసీ డిపో అధికారులు బస్సుల సంఖ్యను పెంచకపోగా, ఉన్న సర్వీసులనే అరకొరగా నడుపుతుండటం గమనార్హం.

**50 సీట్ల బస్సులో 80 మందికి పైగా.. ఊపిరాడని వాతావరణం**

సాధారణంగా ఎక్స్‌ప్రెస్ లేదా పల్లె వెలుగు బస్సులలో సీటింగ్ సామర్థ్యం 50 మాత్రమే ఉంటుంది. కానీ ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచే బస్సుల్లో ఏకంగా 70 నుండి 80 మంది వరకు ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. 50 మంది కూర్చుంటే, మిగిలిన 30 నుండి 40 మంది సీట్ల మధ్య ఉన్న చిన్నపాటి ఖాళీ స్థలంలో కిక్కిరిసి నిలబడాల్సి వస్తోంది. దీంతో బస్సు లోపల తీవ్రమైన ఉక్కపోత, ఊపిరాడని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణులు, వృద్ధులు ప్రయాణ సమయం ముగిసేవరకు అల్లాడిపోతున్నారు.

**ప్రాణాలకు తెగించి ఫుట్‌బోర్డ్ ప్రయాణాలు**

ఈ మార్గంలో ఉన్న వివిధ జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి మరి దారుణంగా తయారైంది. సరైన సమయానికి బస్సులు రాకపోవడం, వచ్చిన బస్సులు ముందే నిండిపోవడంతో తరగతులకు ఆలస్యమవుతుందనే భయంతో విద్యార్థులు, యువకులు ఫుట్‌బోర్డులపై వేలాడుతూ ప్రయాణిస్తున్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రాణాలు గాల్లో కలసిపోయే ప్రమాదం ఉందని తెలిసినా వేరే మార్గం లేక ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఉప్పల్ నుంచి భువనగిరి - మోత్కూర్ - తిరుమలగిరి మీదుగా సూర్యాపేట, తొర్రూర్ వెళ్లే ప్రధాన రహదారిలో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక పీక్-అవర్ సర్వీసులను, అదనపు స్పెషల్ ట్రిప్పులను నడపాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆర్టీసీ డిపోల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరాలు.. అన్నదానాలు**



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (10 ఆగస్ట్ 2026) :**భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, సుజలదాత, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదినం సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ తెలిపారు. భువనగిరి లోని కుమ్మరివాడలోని శ్రీ గణపతి ఆలయంలో పూజలు చేసి, అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. 33వ వార్డు విద్యానగర్ లోని శ్రీ వాణి విద్యాలయంలో ఉచిత దంత వైద్య శిబిరం, ప్రిన్స్ చౌరస్తా వద్ద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి ఈ ప్రాంతానికి సేవ చేసే భాగ్యం మళ్లీ కలగాలని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆనందలతో వారి కుటుంబ సభ్యులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చేన్న స్వాతి మహేష్, నాకోటి నగేష్, చీమల రాజు, ఏలే శివకుమార్, నాయకులు సురపల్లి రమేష్, మధుసూదన్ రెడ్డి, జెక్క రాఘవేందర్ రెడ్డి, రాకల శ్రీనివాస్, మిరియాల శ్రీనివాస్,తాడూరు బిక్షపతి, తాడం రాజశేఖర్, శివకుమార్, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీనివాస్, రొయ్యల పవన్, సైదులు, విక్రమ్ పాల్గొన్నారు.

**వడాయి గూడెం గ్రామంలో**

మండలంలోని వడాయి గూడెం గ్రామంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నీల శిరీష ఓం ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల, అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి మొక్కలు నాటి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకాష్ గౌడ్, మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జక్కా రాఘవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు గుండు ముత్తయ్య గౌడ్, అబ్బగాని వెంకట్ గౌడ్, ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండు, సర్పంచులు కటికే జంగయ్య యాదవ్, పడాల వెంకటేశ్వర్లు, కొండూరి ధనమ్మ, సత్యనారాయణ గౌడ్, నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్, అంకర్ల మురళీకృష్ణ, కడమంచి ప్రభాకర్, మట్ట ధనుంజయ గౌడ్, ఈర్ల కృష్ణ, చుక్కల శంకర్ యాదవ్, పబ్బాల ఉప్పలయ్య, ముల్లే నాగేంద్రబాబు, జక్కుల చంద్రయ్య, జమ్ముల రమేష్, మట్ట బాలకృష్ణ, శెట్టి అశోక్, ఓరుగంటి రమేష్, పోల ప్రవీణ్ గౌడ్, పిన్నింటి మధు రెడ్డి, గాదే శ్రీకాంత్, గొడ్డెటి యాదగిరి, శెట్టి శ్రీకాంత్, గొడ్డేటి తిరుపతి, నీల భరత్ గౌడ్, కోల సందీప్, కోట చంద్రశేఖర్, బండారి స్వామి, ములుగు నాగరాజు, బండారు స్వామి పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్

**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్(10 ఆగస్ట్ 2026) :** భువనగిరి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎనబోయిన జహంగీర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నీల శ్రీనివాస్ ముదిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన సమావేశంలో ముదిరాజ్ కుల పెద్దలు వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి నీల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**22న శనివారం పెద్దమ్మ తల్లికి బోనాలు, 23న ఇతర దేవతలకు బోనాలు..**

ఈనెల 22న భువనగిరి పట్టణంలో అన్ని వార్డుల ముదిరాజ్ బంధువులు పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నట్లు నిర్ణయించారు. 23న వార్డులలోని ఇతర దేవతలకు బోనాలు సమర్పించినట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు కుక్కదువ్వ సోమయ్య, సాదు విజయ్ కుమార్, కొలుపుల వివేకానంద, జంగిటి రవి, పిట్టల బాలరాజు, గుర్రాల శ్రీనివాస్, ఉడుత భాస్కర్, తుమ్మల నాగేష్, గుర్రాల శివ నాగేందర్, కనక బాలరాజు, కొలుపుల నాగరాజు, తుపాకుల సురేష్, చాగంటి సురేష్, శంకర్, జహంగీర్, పిట్టల రాములు, మాటూరి అశోక్, మల్యాల వేణుమాధవ్, సాదు వేణు, వెంకటేష్, రమేష్, చింతకాయల హరీష్, జహంగీర్, ఇండ్ల కృష్ణ పాల్గొన్నారు.



## పేదల కడుపు కొట్టే చట్టాలను వెనక్కి తీసుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్**




**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ (10 ఆగస్ట్ 2026) :**కార్మిక, రైతు, పేదల కడుపుకొట్టే జీ రామ్ జీ చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పదేండ్ల పాలనలో దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికుల హక్కులపై తీవ్రంగా దాడిచేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ లాభల కోసమే ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ, లేబర్ కోడ్లు తీసుకోచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తూ గ్రామీణ పేదల జీవనోపాదిని దెబ్బతీస్తున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు ప్రభుత్వం కొనుగోలు గ్యారెంటి కల్పించాలని, వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టడం అంటే వ్యవసాయ రంగాన్ని నీరుకార్చడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటికీ రుణాలు, ఎరువులు విత్తనాలు వంటి సమస్యలపై రైతులు ఆందోళనలో ఉన్నారని, భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మెంట యల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్, చేనేత నాయకులు కూరపాటి రాములు, కందుకూరి నర్సింహా, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అమన్ ఫిట్నెస్ సెంటర్ లో కుతాడి సురేష్ కు ఘన సన్మానం



**మన తొలివెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జంగిటి రవీందర్ (10 ఆగస్ట్ 2026) :**బీఆర్ ఎస్ జిల్లా యువ నాయకులు కుతాడి సురేష్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని అమన్ ఫిట్నెస్ సెంటర్ లో సోమవారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాడీ బిల్డర్ లు కుత్తడి సురేష్ ను శాలువా పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయన పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అమన్ ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు అస్లాం, సీనియర్ జర్నలిస్టు మరికొండ మల్లేష్, సాయి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం

**దాతకు ఘన సన్మానం**



**మన తొలివెలుగు మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (10 ఆగస్ట్ 2026) :**మీర్ పేట్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఆలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, మాట ఇచ్చిన విధంగా షెడ్డు నిర్మాణం చేపట్టిన దాతను స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ?ఆలయ పునఃప్రతిష్ఠ సమయానికి షెడ్డు వేయిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందుకు గాను, వెంకటేశ్వర స్వామి దేవాలయ మాజీ ధర్మకర్త మాధరి రమేష్‌ను మీర్ పేట్ కార్పొరేషన్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులకరం శివశంకర్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ఉదార మనస్సుతో సహకరించడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ దయానంద్ ముదిరాజ్, దేవాలయ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, నాయకులు కృష్ణ ముదిరాజ్ , వెంకటేష్ ముదిరాజ్, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఫోర్‌లైన్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

**మర్రి నిరంజన్ రెడ్డి**



**మన తొలివెలుగు ఇబ్రహీంపట్నం ప్రతినిధి సీ.హెచ్ రాజు (10 ఆగస్ట్ 2026) :**ఇబ్రహీంపట్నం ఖానాపూర్ గేట్ నుండి మాల్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మర్రి నిరంజన్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. నాగార్జునసాగర్ వెళ్తున్న మంత్రికి ఇబ్రహీంపట్నం చౌరస్తాలో ఆయన ఘన స్వాగతం పలికి నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందించారు.? ఈ రహదారిపై నిత్యం ట్రాఫిక్ పెరగడంతో పాటు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇటీవల కొత్తపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్న భోజన కార్మికులకు గ్యాస్ సిలిండర్లు అందించాలని కోరగా, వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి హెచ్ఏఎమ్ నిధులు కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఏసీపీ కె.పి.వి. రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

